క్లుప్తంగా

అభివృద్ధికి సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు సంబంధిత అధికారులు సహకరించాలని కోఆప్షన్ సభ్యులు పత్రివిజయ్‌కుమార్ తదితరులు కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కౌన్సిల్ సధారణ సమావేశం చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఏడు అంశాలతో కూడిన అజెండాపై సభ్యులు చర్చించి ఆమోదించారు. సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించుకునే దిశగా అందరూ సహకరించుకోవాలని సభ్యులు నిర్ణయించారు. జాతీయ రహదారి గుండా ప్రయాణం చేసేవారు ఇచ్ఛాపురం పట్టణాన్ని గుర్తించేందుకు ఇరువైపులా అవసరమైన ప్రవేశ నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు. ఇచ్ఛాపురం పట్టణ అభివృద్ధిలో అధిక ప్రాధాన్యత గల సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, వైస్‌చైర్‌పర్సన్–2 లాబాల స్వర్ణమణి పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

కాశీబుగ్గ: గాలివీడులో సీనియర్ న్యాయవాది సుదర్శనరెడ్డిని అక్కడి సీఐ చొక్కా పట్టుకుని ఈడ్చుకెళ్లడం, అనంతపురం త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో స్థానిక సీఐ ఇతర అధికారులు సివిల్ వివాదంలో న్యాయవాది మరణానికి కారణమైన పోలీసులపై చర్యలు చేపట్టాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పలాస జూనియర్ సివిల్ కోర్టు ఎదురుగా మంగళవారం ఉదయం నిరసన తెలియజేసి బహిష్కరించారు. అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఫయాద్ అహ్మద్, కార్యదర్శి పిండి వెంకటరావు, జాయింట్ సెక్రటరీ ఇ.ఎం.ఎస్.అనీల్‌రాజు, ట్రెజరర్ రవికుమార్, సీనియర్ న్యాయవాదులు పి.ఎల్.నారాయణ, తాండ్ర మురళి, ఎల్.చంద్రశేఖర్, కొమర దేవరాజు, కె.శ్రీనివాస్, లోకేష్, కృష్ణారావు, ఎల్.వెంకటరావు పాల్గొన్నారు.



సోంపేట: నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

సోంపేట: న్యాయవాదులపై దాడులకు వ్యతిరేకంగా సోంపేటలో బార్‌అసోసియేషన్ ప్రతినిధులు నిరసన తెలియజేశారు. దాడులకు పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మద్దు సర్వేశ్వరరావు, న్యాయవాదులు శైలేంద్ర, కె.వి.వేంకటేశ్వరరావు, తిరుపతిరెడ్డి, విజయ్‌కుమార్, శిలగాన భాస్కరరావు ఉన్నారు.



కాశీబుగ్గ: పలాస కోర్టు వద్ద నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

నందిగాం: తెలుగు ప్రజల నూతన సంవత్సరం ఉగాది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్‌లలో ఉచిత ప్రయాణం కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. మండలంలోని దీనబంధుపురంలో మంగళవారం ఆయన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో వలసల నివారణ లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ తామరాపల్లి–తూముకొండ మధ్య రెండు లైన్ల రహదారి నిర్మాణానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. అంతకు ముందు పెద్ద తామరాపల్లి నుంచి మంత్రులు బైక్‌ర్యాలీ చేశారు.



దీనబంధుపురంలో పింఛన్ అందజేస్తున్న కేంద్ర, రాష్ట్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు

ఎస్‌ఎంసీలకు శిక్షణ రేపు

సోంపేట: సోంపేట పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో ఈ నెల రెండో తేదీన మండలంలోని పాఠశాల మేనేజ్మెంట్ కమిటీలకు ఒక్కరోజు శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎంఈవో ఎస్.జొరాడు తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి ఎన్ని పాఠశాలల హెచ్‌ఎంలు, ఎస్‌ఎంసీ చైర్మన్లు విధిగా హాజరు కావాలన్నారు.

వీవోఏల పాత్ర కీలకం

ఇచ్ఛాపురం రూరల్: సమైక్యా నాయకత్వం బలపడాలని, అందుకు వీవోఏల పాత్ర కీలకమని సెర్ప్ ఏపీఎం ఎస్.ప్రసాదరావు అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో జరుగుతున్న విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా నాయకత్వం బలోపేతం, మహిళా నాయకుల సామర్థ్యాలు పెంపు, నిర్మాణాత్మక అసమానతలు అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

తహసీల్దార్‌కు వినతి

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని కొళిగాం గ్రామానికి చెంది.. ఓసీలుగా గుర్తింపబడిన 'మొండలో' కులానికి చెందిన వారిని ఎస్సీలుగా నమోదు చేశారని, వెంటనే వారిని జాబితా నుంచి తొలగించాలని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ సొసైటీ కోరింది. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్ ఎన్.వెంకటరావును కలసి వినత పత్రం అందజేశారు. ఎస్సీ కుల గణన కార్యక్రమంలో భాగంగా ఇటీవల కొళిగాం గ్రామ సచివాలయంలో ఎస్సీ జాబితాను ప్రదర్శించారు. జాబితలో 'మొండలో' కులానికి చెందిన వారిని ఎస్సీలుగా పరిగణిస్తూ తప్పుడు జాబితను ప్రదర్శించారంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో అధ్యక్షుడు సల్ల దేవరాజు, గువ్వాడ దిలీప్, దుండంగి శ్రీను, బాగ తులసీరామ్ ఉన్నారు.

దివ్యాంగులను ఆదుకోవాలి

టెక్కలి రూరల్: దివ్యాంగులను ప్రభుత్వాలు ఆదుకోవాలని జిల్లా దివ్యాంగుల సంఘ అధ్యక్షుడు ఆవుల వేణుగోపాల్ అన్నారు. దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ద్వారా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవరణలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 65 దివ్యాంగుల దినోత్సవలు పూర్తయినప్పటికీ వారి జీవితాలలో ఎటువంటి మార్పులు రాలేదన్నారు.

చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

నందిగాం: తమ ఉద్యోగ సమయంలో చేసిన సేవలు తమకు సమాజంలో తగిన గుర్తింపునిస్తాయని ఎంఈవో జి.నర్సింహులు అన్నారు. పెద్దబాణాపురం ఉన్నత పాఠశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా పనిచేసి మంగళవారం ఉద్యోగ విరమణ చేసిన కణితి జానకీరాం దంపతులను హెచ్‌ఎం ఆధ్వర్యంలో మంగళవారం సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. లఖినాన సూర్యనారాయణ, చింతాడ క్రిష్ణమూర్తి, హనుమంతు లచ్చున్నాయుడు, స్థానిక సర్పంచ్ ఇందిర, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



జానకీరాం దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

సీతాపురం విద్యార్థి ప్రతిభ

టెక్కలి: ఇటీవల విజయవాడలో భారతీయ విజ్ఞాన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో టెక్కలి మండలం సీతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి అన్నెపు జ్ఞానతేజ ప్రతిభ కనబరిచాడు. విజ్ఞాన శాస్త్రంలో భారతీయ శాస్త్రవేత్తల కృషి, అంతరిక్షంలో పరిశోధనలు అనే అంశంపై నిర్వహించిన పోస్టర్ ప్రజంటేషన్‌లో నాలుగో స్థానంలో నిలిచి నిర్వాహకుల నుంచి బహుమతి అందుకున్నాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్తారు వేణికుమారితో పాటు విద్యార్థికి శిక్షణ అందజేసిన ఉపాధ్యాయులు అభినందించారు.

ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

కాశీబుగ్గ: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్లను మందస మండలం కొత్తపల్లి పాఠశాలలో మంగళవారం ఆవిష్కరించారు. అలాగే మండల పరిధిలో బహాడపల్లి, సిరిపురం, జి.ఆర్.పురం, లోహరిబంద, సొండిపూడి, కృష్ణాపురం, బేతాళిపురం పాఠశాలల్లో కూడా మండల కార్యవర్గం ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గవ్వ భీమారావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్‌కుమార్, సుందరరావు, సభ్యులు పాపారావు, కరుణాకర్, చంద్రశేఖర్, డిల్లీశ్వరరావు, అశోక్, మాధవరావు, మోహన్, వైకుంఠరావు, రామారావు, సుశాంత్, అప్పలరాజు, భైరాగి, తాతారావు, పూర్ణచంద్రరావు, ఉదయ్‌శ్రీ, శ్యామలగౌరి, వేణుగోపాల్ ఉన్నారు.

మంచి జరగాలని ప్రార్థనలు

ఇచ్ఛాపురం: నూతన సంవత్సరంలో ప్రతిఒక్కరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ పాస్టర్స్‌ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్లు మంగళవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ఇచ్ఛాపురం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఇచ్ఛాపురం, కవిటి మండలాలకు చెందిన పాస్టర్స్‌ఫెలోషిప్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఫెలోషిప్ సభ్యులు ప్రత్తి విజయ్‌కుమార్, ప్రభుదాస్, డి.ఎలియా, యు.వి.జాన్‌సన్ పాల్గొన్నారు.

వంతెన నిర్మాణం చేపట్టాలని వినతి

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని పెద బాడాం గ్రామం కాలువ మార్గంలో కూలిన వంశధార కాలువ వంతెన నిర్మాణం చేపట్టాలని రైతులు, కూటమి నాయకులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే గౌతు శిరీషకు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 50 ఏళ్ల చరిత్ర కలిగిన వంశధార కాలువ వంతెన కూలి ప్రమాదకరంగా మారడంతో పంట పొలాలకు రైతులు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారన్నారు. వినతిపత్రం అందించిన వారిలో డిస్ట్రిబ్యూషన్ అధ్యక్షులు గొనప నిరంజన్, నీటి వినియోగదారుల అధ్యక్షులు దువ్వాడ అప్పారావు, కణితి సురేష్, కిరణ్ ఉన్నారు.



ఎమ్మెల్యే శిరీషకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మాదక ద్రవ్యాల రవాణాపై నిఘా

● టెక్కలి సీఐ విజయ్‌కుమార్

టెక్కలి రూరల్: మాదక ద్రవ్యాల రవాణాపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారని టెక్కలి సీఐ ఎ.విజయ్‌కుమార్ తెలిపారు. టెక్కలి పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో డాగ్‌స్క్వాడ్‌తో మంగళవారం తనిఖీలు చేపట్టారు. నూతన సంవత్సర, సంక్రాంతి సందర్భంగా ఇతర ప్రాంతాల నుంచి జనం వస్తున్న నేపథ్యంలో ఎలాంటి మత్తుపదార్థాల రవాణాకు అవకాశం లేకుండా తనిఖీలు చేస్తున్నట్టు సీఐ చెప్పారు. టెక్కలి ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వేట్రాక్, పాత ఆస్పత్రి పరిసరాల్లోని దుకాణాల్లో తనిఖీలుచేపట్టామన్నారు.



ఆర్టీసీ కాంప్లెక్స్ అవరణలో డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీ చేస్తున్న పోలీసులు

కొత్త పింఛన్లు పంపిణీ

కవిటి: కొత్తగా పలువురికి మంజూరైన పింఛన్లను ప్రభుత్వ విప్ బి.అశోక్ రామయ్యపుట్టుగలోని తన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం చేపట్టారు. కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాలకు సంబంధించి 52 మందికి కొత్తగా పింఛన్లు మంజూరైనట్టు ఆయా మండలాల ఎంపీడీవోలు తెలిపారు.

బడిబయట పిల్లల డేటా నమోదు

కంచిలి: మండల వ్యాప్తంగా బడిబయట ఉన్న బడిఈడు పిల్లలను గుర్తించినట్లు ఎంఈవో ఎస్.శివరాంప్రసాద్ తెలిపారు. 257 మంది బడిబయట ఉన్నట్లు గుర్తించామన్నారు. సంబంధిత నివేదికను సీఆర్‌ఎంటీఎస్ సిబ్బంది ఎంఈవోకు మంగళవారం అందజేశారు. ఎంఈఓను కలిసిన వారిలో సిబ్బంది ఢిల్లీరావు, శ్రీలక్ష్మి, క్రిష్ణ, రాము ఉన్నారు.

మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళులు

టెక్కలి: భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేడాడ పరమేశ్వరరావు అన్నారు. టెక్కలి వైఎస్సార్ జంక్షన్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థను అత్యున్నతంగా తీర్చిదిద్దిన మన్మోహన్‌సింగ్ సేవలు ఎనలేనివన్నారు. కోత మధుసూదనరావు, పి.ఆనందరావు, డి.లింగమూర్తి, ఉమామహేశ్వరరావు, టి.బి.జె.గుప్తా, బి.సీతమ్మ, సరోజిని, గోరింట కృష్ణ, పి.మాధవరావు పాల్గొన్నారు.



మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

పారిశుద్ధ్య కార్మికుల మస్టర్ పాయింట్ ప్రారంభం



కాశీబుగ్గలో మస్టర్ పాయింట్ ప్రారంభంలో కార్మికులు, కమిషనర్

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల మస్టర్ పాయింట్‌ను కమిషనర్ నడిపేన రామారావు అధ్వర్యంలో కార్మిక నాయకురాలు అమ్ముడమ్మా, గులాబీల చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ.. అందరి సహకరాంతో కార్మకుల సమస్యలు పరిష్కరిస్తామన్నరు.

ఎల్ఈడీ లైట్‌లు వినియోగిస్తే కేసులు

కాశీబుగ్గ: ఆర్టీవో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు ఎల్ఈడీ లైట్‌లు అమర్చి పట్టుబడితే కేసులు తప్పవని కాశీబుగ్గ రూరల్ సీఐ ఎం.తిరుపతిరావు వాహనదారులకు హెచ్చరించారు. మంగళవారం మందస రోడ్డులో వాహనదారులకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఇటీవల ఎల్ఈడీ లైట్ వెలుగు కళ్లలో పడి కొందరు రోడ్డు ప్రమాదాలకు గురైనట్టు చెప్పారు. వాహనదారులు విధిగా హెల్మెట్ వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐలు శేఖర్, నీలకంఠం, కానిస్టేబుల్ కె.ఢిల్లీరావు ఉన్నారు.